
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 315 | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో అప్పుడు చూపిస్తా!





వ్యవస్థలు కూడా నీరుగారిపోయాయి

ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు

విద్యా, వైద్య రంగాలను గాలికొదిలేశారు

వైయస్ఆర్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో వైయస్ జగన్

ఈ డిజిటల్ బుక్.. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష

అన్యాయం జరిగితే డిజిటల్ బుక్‌లో సమస్యను నమోదు చేయండి

సంపద సృష్టి దేవుడెరుగు.. స్కామ్‌లతో ఉన్న సంపద ఆవిరి



(అంకుశం ప్రతినిధి, తాడేపల్లి, సెప్టెంబర్ 24): మన కార్యకర్తల కోసం ఒక కార్యక్రమం లాంచ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడ..ఎవరికి ఏ అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తాం. రెండు రకాలుగా ఈ డిజిటల్ బుక్ పనిచేస్తుంది. మీరు నమోదు చేసే ప్రతి సమాచారం డిజిటల్ బుక్ లో స్టోర్ అవుతుంది. లేదా 040%-%49171718 ఫోన్ నంబర్ కు ఫోన్ చేస్తే.. అన్యాయానికి గురైన వైయస్సార్ సీపీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయవచ్చు. ఈ డిజిటల్ బుక్..

- మిగతా 2లో

## మంత్రి నిమ్మల కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు

నూతన దంపతులను ఆశీర్వదించిన చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి



**(అంకుశం, పాలకొల్లు, సెప్టెంబర్ 24):** భీమవరం జిల్లా పాలకొల్లులో బుధవారం జరిగిన మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులు శ్రీజ, దుర్గాహరిహర సాయి పవన్ కుమార్‌ను వారు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి పెళ్లి విందులో పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలి!



లీగల్ నోటీసు ఇచ్చిన సీఐ శంకరయ్య

వివేకానందరెడ్డి హత్య కేసులో తన ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపణ

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 24):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా తనకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న జె.శంకరయ్య లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి.ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. అవి మంగళవారం వెలుగులోకి వచ్చాయి. అసెంబ్లీలో తనకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, తన ప్రతిష్ఠకు నష్టం కలిగించినందుకు రూ.1.45 కోట్ల

- మిగతా 2లో



## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు

# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది







- విజయవాడ పర్యటన.. నా జీవితంలో మరిచిపోలేను

**విజయవాడ** ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్" అని ఉపరాష్ట్రపతి అన్నారు

# ధర్మవరం"కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ఘనంగా ఎన్.ఎస్.ఎస్. దినోత్సవ వేడుకలు!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 24:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ చైర్మన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్.డే ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా డా. డి. వెంకట స్వామి నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ మరియు శ్రీ.ఎ.చెన్నా రెడ్డి విచ్చేశారు.విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ఎన్.ఎస్.ఎస్. దినోత్సవంను మహాత్మా గాంధీ జన్మశతాబ్ది సంవత్సరంను గుర్తుగా 1969లో జాతీయ సేవా పథకంను స్థాపించారు. ఎన్.ఎస్.ఎస్.ఆశయాలు, సామాజిక బాధ్యత, సమాజ సేవ, నిస్వార్థ సేవ వంటివాటిని గుర్తుచేస్తుంది. యువతలో సామాజిక స్పృహను పెంపొందించి, దేశం పట్ల సేవ చేసే స్ఫూర్తిని నింపడంలో %చీూ% పోషించే కీలక పాత్రను గుర్తించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్య మని, ప్రతి విద్యార్థి సేవచేసే గుణాన్ని అలవర్చుకోవాలని తెలియచేసారు. డా.డి.వెంకటస్వామి నాయక్ మాట్లాడుతు యువతలో సామాజిక సమస్యల పట్ల అవగాహన కల్పించి, వాటి పరిష్కారంలో చురుగ్గా పాల్గొనేలా ఉండాలనీ యువతను ఎన్.ఎస్.ఎస్. ఉత్తమ పౌరులుగా తిర్చిదిదద్దడంలో ఉపయోగ పడుతోందని, యువత నీతి నిజాయితి మరియు ధర్మమార్గంలో నడుచుకొని, విశ్వవిద్యాలయ విద్యను అనుసరించి ఉన్నత స్థానంలో వెళ్ళాలని అభిప్రాయపడ్డారు. "నా కోసం కాదు, మీ కోసం" అనే ఎన్.ఎస్.ఎస్. నినాదం నిస్వార్థ సేవ, సమాజ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని సూచిస్తుందని ఎన్.ఎస్.ఎస్.కార్యకలాపాలు యువతలో ప్రజాస్వామ్య నాయకత్వాన్ని అభివృద్ధి చేస్తాయి, ఇవి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడతాయని ఎ. చెన్నారెడ్డి తేలిపారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ ఎస్.షమీమ్ మాట్లాడాడుతు... కమ్యూనిటీ సేవ ద్వారా దేశం ఎదుర్కొంటున్న సామాజిక, పర్యావరణ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వాలంటీర్లు కృషి వుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల సేవను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ఈ రోజు ఒక వేదికగా పనిచేస్తుంది ఉత్తమ వాలంటీర్ ఎం.ఎస్. చరణ్ సాయి తమ అభిప్రాయాన్ని తెలియజేసారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు 2022-2025 బ్యాచ్ వారికీ మొదటి,రెండవ మరియు మూడవ ఉత్తమ వాలంటీర్లుగా కె.హారిక,బి.ఎ., ఎస్.మారుతి, బి.కామ్., ఎం.ఎస్.చరణ్ సాయి.,బి.ఎ.,లకు మొమెంటోలు మరియు సర్టిఫికేట్ లను ప్రదానం చేసి,




ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లులకు మూడు సంవత్సరాల సర్వీస్ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి, మరియు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. చిట్టెమ్మ, డా బి. గోపాల్ నాయక్, ఎ. కిరణ్ కుమార్, డా.బి. త్రివేణి, డాక్టర్ ఎస్. షమీవుల్లా, ఎం.భువనేశ్వరి, శ్రీమతి హైమావతి, వెంకట లక్ష్మి, యం. పుష్పావతి, బి. ఆనంద్, యం సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ... తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

## రైలు ప్రయాణికులకు ఆర్ పి ఎఫ్ అధికారుల సూచనలు!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 24:** రైల్వే ఆర్ పి ఎఫ్ వారోత్సవాలు సందర్భంగా ఆర్ పి ఎఫ్ సీఐ ఇ. నాగేశ్వరరావు, ఎస్ ఐ ఏ. కోటేశ్వరరావు, ఏ ఎస్ ఐ కె. పుల్లయ్య సిబ్బంది రైలు లో ప్రయాణించే ప్రయాణికులకు కొన్ని సూచనలు చేశారు.ధర్మవరం రైల్వేస్టేషన్ యందు నిర్వహించిన ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రైల్లో ప్రయాణించునపుడు దొంగతనములు,జరుగుతాయని అపరాచితులు తిను బండారములు, పానియాముల యందు మత్తు మందులు కలపి ఇచ్చి దొంగతనములు చేయువిధానములు మరియు డోర్స్, స్టెప్స్ పై ప్రయాణించుట వలన జరుగు మరణాలు మరియు ట్రైన్స్ పై రాళ్ళు విసురుట ట్రాక్ పై ఇతర వస్తువులు పెట్టీ రైల్వే ప్రయాణికుల భద్రతకు హాని కలిగించనా చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును.అని వారు హెచ్చరించారు.



## ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలి

-: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 24 :** జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే, ఏపీ జెన్కో, ఏపీఐఐసి, ట్రాన్స్ కో, సోలార్ పార్కులు, నేషనల్ హైవే 544డి పేజ్ 1, 2, నేషనల్ హైవే 42, 67, ఆర్.అండ్.బికి సంబంధించి చేపట్టాల్సిన భూసేకరణ, భూ బదలాయింపులపై సమీక్ష చేశారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాడిపత్రి పరిధిలోని తలారి చెరువు, ఆలూరు పరిధిలో సోలార్ పార్క్ కి సంబంధించి తహసిల్దార్, జెన్కో వారు ఇద్దరూ కలిసి డీకేటి నివేదికను గురువారంలోగా అందించాలన్నారు. ఏపీఐఐసీ పరిధిలో రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్కుకు సంబంధించి ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్, ఆర్డీఓలను ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీకి సంబంధించి పిపిటి ద్వారా ఎక్కడెక్కడ ఎంతెంత పని పూర్తి అయ్యింది అనేది సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, తిప్పేనాయక్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్, ఆయా శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ కార్పొరేషన్ ను సర్వనాశనం చేశారు

**పోరుమామిళ్ల/కడప సెప్టెంబర్,24:** (అంకుశం పత్రిక): కడప నగర మేయర్గా పనిచేసిన వ్యక్తి అవినీతి అక్రమాలకు పాల్పడి కార్పొరేషన్ను సర్వనాశనం చేయడమే కాకుండా నైతిక విలువలను విస్మరించి నేటికీ కుర్చీని పట్టుకుని వేలాడటం దారుణమని తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కడప నగరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటినుంచి కూడా కార్పొరేషన్లో మేయర్ అవినీతి చేశారని చెబుతుండగా ప్రజలు విశ్వసించారన్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామన్నారు. ఈక్రమంలో మేయర్పై విచారణ జరిగి నోటీసులు ఇవ్వడం తొలగించడం జరిగిందన్నారు, అయితే అవినీతికి పాల్పడిన వ్యక్తి అది చాలదన్నట్లు న్యాయస్థానాలకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం, తొలగింపును ఆపడం రకారకాలుగా ప్రయత్నాలు చేశాడన్నారు. చివరగా నిన్నటిరోజు రాష్ట్ర ప్రబుత్వం తొలగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. మేయర్ గా ఉన్న వ్యక్తితప్పు చేశాడని రుజువైందని అధికార దుర్వినియోగం చేశాడని, చట్టం తెలిసిన నైతికత కలిగిన వ్యక్తిగా ఎప్పుడో రాజీనామా చేసి డిప్యూటీ మేయర్ అయిన ముస్లిం మహిళకు పదవిని అప్పగించాల్సి ఉందన్నారు. తప్పుచేసినట్లు నిర్ధారణ అయిన తరుణంలో ఇప్పటికైనా తప్పుకుని డిప్యూటీ మేయర్కు అవకాశం ఇస్తే కౌన్సిల్ సమావేశాలు జరిగి ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రస్తుత వైసీపీ కౌన్సిల్ కారణంగా నగర అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోందన్నారు.ఈ నేపథ్యంలో రానున్న కాలంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా కడప నగర ప్రజలు టీడీపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే, మేయర్ ఒకే పార్టీకి చెందిన వారైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లాగా కడప నగర అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సూర్యనారాయణరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, నగర ఉపాధ్యక్షులు గౌతం కుమార్ తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.




## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్న్యూస్

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్కు కేబినెట్ గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్పూర్-రాజ్గిర్-తిలయ్యా రైల్వేలైన్కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు

## లేహ్ లద్దాక్లో తీవ్ర ఉద్రిక్తత.. కేంద్రం సంచలన నిర్ణయం

ఢిల్లీ: లద్దాఖ్లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో నలుగురు మృతిచెందగా, 50 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. లద్దాఖ్కు రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లేహ్ నగరంలో ఆందోళన కారులు బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. పెద్ద సంఖ్యలో యువత నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నిరసనలపై కేంద్రం బ్యాన్ విధించింది. ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. హింస చెలరేగడంతో లద్దాఖ్ ఉద్యమకారుడు, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ తన 15 రోజుల దీక్ష విరమించారు. లద్దాఖ్కు రాష్ట్ర హోదా కోరుతూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆయన దీక్షను ముగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నగరంలో ఆంక్షలు విధించారు. వాంగ్చుక్ మాట్లాడుతూ.. ఇది 'జెన్-జెడ్ విప్లవం'గా అభివర్ణించారు. లద్దాఖ్ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రదర్శనలపై నిషేధం విధించిన ప్రభుత్వం.. శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జమ్మూకశ్మీర్కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో.. రాష్ట్ర హోదా, 6వ షెడ్యూల్ అమలు కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్తో ఆందోళనకారులు లేహ్ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

**రాయ్పూర్:** ఛత్తీస్గఢ్లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.



**ఛత్తీస్గఢ్లో ఇద్దరు.. జార?ండ్లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగు తోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మా వోయిస్టు లు మృతి చెందారు. అలాగే జార?ండ్లో కూడా భద్రతా బలగాలకు, మావో యిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

## డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో అప్పుడు చూపిస్తా!

-మొదటిపేజీ తరువాయి

అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష. మన రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత..ఆ డిజిటల్ బుక్ లో ఎంటర్ చేసిన కేసుల మీద ప్రత్యేక బందాలు ఏర్పాటు చేస్తాం. అన్యాయం చేసినవాళ్లు రిటైర్ అయినా..రాష్ట్రంలో వారు లేకపోయినా..సప్త సముద్రాల అవతల ఉన్నా..అందరినీ పిలిపిస్తాం అని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి హెచ్చరించారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే.. వీళ్లేదో ఇప్పుడు రెడ్ బుక్ అంటూ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మనం అధికారంలోకి వచ్చాక డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తాం అన్నారు. చంద్రబాబు అసలు రాష్ట్రానికి సంపద సృష్టించడం దేవుడెరుగు.. స్కామ్లు చేస్తూ ఉన్న సంపద ఆవిరి చేస్తున్న పరిస్థితి. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఇస్తానన్న పెద్ద మనిషి వాటి సంగతి దేవుడెరుగు.. అంతకు ముందు మన ప్రభుత్వంలో అమలు చేసిన స్కీములు కూడా పూర్తిగా రద్దై పోయి, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ పూర్తిగా గాలికెగిరిపోయిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే ఏ విద్యార్థిని కదిలించినా, ఏ నిరుద్యోగిని కదలించినా, ఏ యువకుడిని కదిలించినా, ఏ మహిళను కదిలించినా చివరికి ఏ ప్రభుత్వ ఉద్యోగిని కదిలించినా కూడా ఈ ప్రభుత్వం గురించి వారు చెప్పేది ఏమిటో తెలుసా?.. 'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్' అని ప్రతి నోటా వినిపిస్తోంది. ఇది నిజంగా వాస్తవం. ఎన్నికలప్పుడు ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, ఏడాదికి రూ.18 వేలు ఇస్తామన్నారు. కానీ, తాజాగా ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్లో అవి కనిపించలేదు. ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ కూడా కనిపించలేదు. అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు రూ.20వేలు. పీఎం కిసాన్తో సంబంధం లేకుండా అని ఎన్నికలకు ముందు చెప్పారు. మొదటి ఏడాది ఎగురకొట్టాడు. రెండో ఏడాది మరో రూ.20వేలు. రెండేళ్లూ రూ. 40వేలకు ఈ పెద్దమనిషి ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అంటాడు. రెండు సంవత్సరాలకు కలిపి ఆరు గ్యాస్ సిలిండర్లలో ఇచ్చిది ఒక్కటి. అది కూడా కొందరికి మాత్రమే ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఫ్రీ. ఎక్కడికైనా బస్సులో ఉచితంగా తిరగొచ్చు అని చెప్పారు. కానీ అది కొన్ని బస్సులకే పరిమితం. పైగా జిల్లా దాటే పనిలేదు. మనం ఇస్తా ఉన్న అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి తల్లికి వందనం అని చెప్పినాడు. ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తానన్నాడు. చివరికి 30 లక్షల మంది పిల్లలకు కట్ చేశాడు. రూ. 15వేలు ఇస్తానన్నది కాస్తా రూ.13 వేలు చేశాడు. రూ. 13 వేలు కొంతమందికి రూ.9వేలు, కొంతమందికి రూ.10వేలు, కొంతమందికి రూ. 8వేలే ఇచ్చారు. ఇలా ప్రతి అడుగులోనూ మోసం కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ అబద్ధమే కనిపిస్తోంది.

## సీఎం చంద్రబాబు అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలి!

-మొదటిపేజీ తరువాయి

పరిహారం చెల్లించాలని శంకరయ్య ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. 2019 మార్చిలో వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న జె.శంకరయ్య సమక్షంలోనే నిందితులు ఆధారాలు ధ్వంసం చేశారని, రక్తపు మరకలు కడిగేశారని చంద్రబాబు పలుమార్లు ఆరోపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ 2019లోనే శంకరయ్యను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 'వివేకా హత్యపై కేసు నమోదు చేయక్కర్లేదంటూ కడప ఎంపీ అవినాష్రెడ్డి, ఆయన అనుచరుడు దేవిరెడ్డి శివశంకర్రెడ్డి నన్ను బెదిరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించొద్దని, మృతదేహంపై గాయాలున్నాయని ఎవరికీ చెప్పొద్దని నన్ను భయపెట్టారు' అని శంకరయ్య తొలుత సీబీఐకి వాంగ్మూలమిచ్చి ఆ తర్వాత కోర్టుకు హాజరు కాలేదు.

## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు..!

జమ్మూకశ్మీర్లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. అయితే జమ్మూకశ్మీర్లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియా %జం% భారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు వేర్వేరు కేటగిరీలకు సంబంధించినవై ఉన్నప్పుడు ఆయా స్థానాలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించాలని నాడు ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. జమ్మూకశ్మీర్లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్లో చేరడంతో పంజాబ్లో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు

**చెన్నై :** గతంలో అనేక స్లాబులున్న జీఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# జీ ఎస్ టీ అధికారి ఎస్. సుభాష్ చంద్ర బోస్ పై విధించిన సస్పెన్షన్ ఎత్తి వేయండి!

- బిసి ఉద్యోగుల పైన కక్ష ఎందుకు?
- ముఖ్యమంత్రి కి, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24:** రాష్ట్రములో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడానికి కృషి చేసిన, మీకు ఓట్లు వేసిన బలహీన వర్గాల మీద ఎందుకు కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు సమాధానం చెప్పండి అని ముఖ్యమంత్రి గారిని కూటమి ప్రభుత్వం లోని పెద్దల ను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి టRPS ఊఅధ్యక్షులు డా. పోతుల నాగరాజు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటె రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్. సుభాష్ చంద్ర బోస్ గారి సస్పెండ్ చేయడం పట్ల ఈ ప్రభుత్వం కు నిజాయితీ తో పని చేసే బలహీన వర్గాల కు చెందిన వారు అవసరం లేదా? లేదా అయన చేసిన ఆరోపణలు ప్రభుత్వం యొక్క మనుగడ కు ఏమైనా ఇబ్బంది గా ఉందా? లేదు అయన ఏమైనా వచ్చే ఎన్నికల లో మీ పార్టీ కి వ్యతిరేకంగా ఏమైనా పోటీ చేస్తారా మరి ఎందుకు ఇంత కక్ష చెప్పండి. ఒక సామాన్య ప్రభుత్వ ఉద్యోగి తెలిసో తెలియ కో తన వ్యక్తి గత ఖాతా లో పోస్ట్ చేసినందుకు ఇంత పెద్ద శిక్ష వేయడం మంచిది కాదు. అని పోతుల నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి గారికి కూటమి పెద్ద లకు విజ్ఞప్తి చేయడం ఏమిటంటే సుభాష్ చంద్ర బోస్ గారి మీద విధించిన సస్పెండ్ వెంటనే ఎత్తి వేయండి ఇలాంటి పోస్ట్ లు భవిష్యత్తు లో చేయకుండా ఒక హెచ్చరిక ఇవ్వండి. అని విన్నపం చేస్తున్నాము. లేదు ఇలాంటి వాటి వలన బలహీన వర్గాల ప్రజలలో మీ పట్ల మీ ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావం పెరుగుతుంది. అలాగే నిజాయితీ గా పని చేసే అధికారులు కూడా తమ విధులు సక్రమంగా నిర్వహించే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఉద్యోగుల లో కూడా అబద్రత భావం ఏర్పాడే ప్రమాదం ఉంది. అని చివరికి తెలుగు దేశం పార్టీ కి బలహీన వర్గ ప్రజలు, ఉద్యోగులు దూరం అయ్యే ప్రమాదం కూడా ఉంది అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి హెచ్చరిక చేస్తున్నది.



# శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్
- దేశ విదేశాల నుంచి ప్రముఖులు, భక్తులు రానున్నారు
- అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 24:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జెసీ అభిషేక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ –ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**వసతులు, పారిశుద్ధ్యం:** తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధి దీపాలు, డస్ట్‌బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు, ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీ, పంచాయతీల సిబ్బందిని షిఫ్టుల వారీగా 24/7 విధుల్లో ఉంచాలని ఆదేశించారు.





**రవాణా, రోడ్లు:** బెంగళూరు – పుట్టపర్తి రహదారులు గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పెనుకొండ – కొత్తచెరువు, బ్రాహ్మణపల్లి – ఏనుములపల్లి మార్గాలను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీకి ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**భద్రతా ఏర్పాట్లు:** భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రదేశాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పటిష్టమైన పహారా కోసం స్పష్టమైన కార్యాచరణ ఉండాలని చెప్పారు. వాటర్ పాయింట్లు ఏర్పాటు చేసి, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ – ఉత్సవాల భద్రత కోసం సమగ్ర సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, అత్యవసర వాహనాలు, సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీములు పర్యవేక్షణ చేస్తాయని వివరించారు. అంతకుముందుగా జెసీ అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శత జయంతి వేడుకల ఏర్పాట్లపై వివరించారు.

ఈ సమావేశంలో ఆర్డీవో సువర్ణ, ట్రస్టు సభ్యులు చలం, డాక్టర్ నారాయణ్ కే. ప్రభు, రామేశ్వర్ ప్రిస్టీ, రాజేష్ దేశాయ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో సందడి చేసిన అనంత మహిళా నేతలు పరిటాల సునీత మంత్రిసవితమ్మ





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24 :**అసెంబ్లీ సమావేశాల్లో అనంతపురం జిల్లా మహిళా నేతలు సందడి చేశారు దసరా ఉత్సవాలు పురస్కరించుకొని ప్రత్యేక దుస్తులతో హాజరై ఆకట్టుకున్నారు. ఈరోజు అసెంబ్లీకి అమ్మవారి దీక్షా దుస్తుల్లో హాజరైన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు...నవరాత్రుల సదర్భంగా రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయం తీసుకోగా.. ఈరోజు అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా నీలం రంగు దుస్తులు ధరించిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అసెంబ్లీలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారిని తోటి మహిళా ప్రజాప్రతినిధులతో కలసిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ మంత్రి సవితమ్మ పల్లె సింధూర రెడ్డి బండారు శ్రావణి ఇతర మహిళ ప్రతినిధులు.

## వృత్తి విద్య కోర్సులతో భవిష్యత్తుకు బాటలు



**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 24:** విద్యార్థి దశ నుంచే వృత్తివిద్య కోర్సులపై అవగాహన పెంచుకోవడం వల్ల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని ఒకేషనల్ టీచర్ మౌనిక అన్నారు. హెచ్ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో 30 మంది రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీఎం శ్రీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో పది రోజుల ఇంటర్న్‌షిప్ శిక్షణలో భాగంగా మొబైల్ రిపేరీ, విద్యుత్తు పరికరాల రిపేరీ, నీటి సరఫరా మోటార్ల పనితీరుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. తరగతి గదిలో చదువుకునే విద్యతోపాటు స్వయం వృత్తిపరమైన విద్యను నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో సొంతంగా సంపాదించుకోవడానికి ఉపాధి దొరుకుతుందన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి 150 కోట్లు ఇవ్వండి

- రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గత పాలకులు కొన్ని రోడ్డు పనులకుకమిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని దీంతోప్రజలు ఇబ్బందులు పడుతున్నారనిరాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని.. అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో జీరో అవర్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు లేకుండా చేసినప్పటికీ.. ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీల దగ్గర నుంచి వయా కనగానపల్లి మీదుగా చిగురుచెట్టు వరకు, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు ఆఫీస్ దగ్గర నుంచి చిగిచర్ల వరకు ఉన్న ప్రధాన రోడ్లు



వేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా యాలేరు తగరకుంట గ్రామాల మధ్యలో ఓపెన్ చేసిన రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామన్నారు. ఇంకనూ సుమారుగా 15కిలోమీటర్ల రోడ్డు పనులు నిధులు లేక ఆపాల్సి వస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యం కోసం మరియు నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు 150కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా దీనిని వెంటనే పరిగణలోకి తీసుకోవాలన్నారు..

# చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ

- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 24 :** జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు పాత ఈ-పాస్ మిషన్ల స్థానంలో అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు మరియు గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు.



- ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితమైన సేవలు మరియు ప్రతి లావాదేవి రియల్ టైంలో నమోదు అవుతుందన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేసి అందుకు సంబంధించిన శిక్షణను అందరు డీలర్లకు ఇవ్వాలని విజన్ టెక్ ఇంజినీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు తహసీల్దార్లు మరియు పౌరసరఫరాల డిప్యూటి తహసీల్దార్లు వారి వారి మండలాలలో క్రొత్త ఈ-పాస్ మిషన్ల పంపిణీ కార్యక్రమమును పర్యవేక్షించడం చేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**పోరుమామిళ్ల/కడప సెప్టెంబర్,24 (అంకుశం పత్రిక) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో భాగంగా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నీతీ ఆయోగ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిలో ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. ఇప్పటికే కొన్ని విభాగాల్లో లక్ష్యం దిశగా వెళ్ళామని, ఇంకనూ కొన్ని శాఖల్లో అన్ని పారమీటర్లలో 100 శాతం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే ఆకాంక్ష బ్లాకుల లక్ష్యసాధనలో భాగంగా సికే దిన్నె, జమ్మలమడుగు మండలాల్లో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలన్నారు.అందులో భాగంగా ప్రధానంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న, జరిగిన ప్రగతిపై ఎడిపి యంగ్ ప్రొఫెషనల్ విష్ణుతేజ పిపిటి ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంతేకాకుండా ఎడ్యుకేషన్, వ్యవసాయం అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు– స్కిల్ డెవలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు.. డా. నాగరాజు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఐసిడిఎస్ పీడి రమాదేవి, స్మార్ట్ కిచెన్స్ నోడల్ పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబందిత శాఖల ఏడీపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ సి పురం గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

- సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తత అవసరం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 24:** తూర్పుగోదావరిజిల్లా పశు సంవర్ధక శాఖ, ప్రాంతీయ గ్రామీనభివృద్ధి సంస్థ సంయుక్త ఆద్వర్యంలో పీరా రామచంద్రాపురంలో మెగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు మండలం పశు వైద్యాధికారి టి.రామచంద్రారెడ్డి తెలిపారు. అనపర్తి మండలం పీరరామచంద్రాపురం గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి ప్రారంభించారు. సుమారు 100 పశువులకు గర్భాకోస వ్యాధులకు ఉచితం గా వైద్యం అందించారు. మరికొన్ని పశువులకు మంద గుది తెగుల్లకు ఆపరేషన్ లు నిర్వహించారు. సుమారు 100 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. డి ఎల్ డి ఏ కాకినాడ వారు 20,000/- రూపాయల మందులు ఉచితం గా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొజిషన్ వర్ధక శాఖ అధికారి కె.కాంతారావు, ఉపసంచాలకులు ఎం. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, అనపర్తి ప్రాంతీయ పశు వైద్యశాల వైద్యులు ప్రసాద్, బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి, కూటమి నాయకులు తాతారెడ్డి, ఐ.శ్రీనివాసరావు, జోగారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి అలంకరణ లో పుట్లమాంబ దేవి

- ఆలయ కమిటీ చైర్మన్ గిర్రాజు నాగేష్...



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 24:** ధర్మవరం నేసే పేట లో వెలసిన పుట్లమాంబ ఆలయం లో అమ్మవారికి బుధవారం ప్రత్యేక అలంకరణ చేశారు.దేవీ నవరాత్రి సందర్బంగా అమ్మవారికి పూజలు చేశారు.ఈ వేడుకలు అక్టోబర్ 2 వతేది వరకూ జరుగుతాయని గిర్రాజు నాగేష్ తెలియజేసారు.

## ప్రభుత్వ రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 24:** ధర్మవరం పట్టణంలో ఇంద్రమ్మ కాలనీ 27 వార్డులో స్మార్ట్ కార్డ్ పంపిణీ కార్యక్రమం మరియు వార్డులోని సమస్యలను తెలుసుకొని డ్రైనేజీలు బ్లాక్ కావడంతో మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యలు అక్కడ సమస్యలను సచివాలయ సిబ్బందితో మాట్లాడి వెంటనే పరిష్కరించండి అని ఆదేశించిన బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి ప్రభుత్వం నుండి నూతనముగా మంజూరు అయిన స్మార్ట్ రేషన్ కార్డు లబ్దిదారులకు అందజేశారు. ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు సహకరించండి



**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 24:** ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రామ్మోహన్ సూచించారు. బుధవారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన నియోజకవర్గంలోని అన్ని రాజకీయాల పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 18ఏళ్లు నిండిన యువతీ, యువకులను ఓటరు జాబితాలో చేర్పించి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నియోజక వర్గంలోని సహాయ ఓటరు నమోదు అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి.





- డైరెక్టర్లకు ఎంపీ కేశినేని శివనాథ్ సూచన.
- డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 24:** విజయవాడ మ్యూజియం రోడ్‌లోని ఇరిగేషన్ ఆఫీసులో ఏపీఎస్ఐడిసి డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొని ఏపీఎస్ఐడిసి చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణతో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఇందిరా ప్రియదర్శిని ఏపీఎస్ఐడిసి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల ఎంపీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డైరెక్టర్లు సమిష్టిగా పనిచేసి ఐడీసీ ద్వారా రైతాంగానికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మైలవరం నియోజకవర్గంలో ఇందిరా ప్రియదర్శిని తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని, ఆమె కష్టానికి తగిన గుర్తింపు లభించిందని ఎంపీ తెలిపారు. ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసిన ఫలితంగానే రాష్ట్రంలో భారీ విజయాన్ని సాధించామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు. ఈ విజయాన్ని ప్రజల అభ్యున్నతికి ఉపయోగించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.
వేద్రాది ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే రైతులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎంపీ తెలిపారు. అలాగే, ఒక మోటార్ రిపేర్ కోసం ఎంపీ నిధుల నుంచి రూ.33 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.దసరా ఉత్సవాల ఆధ్యాత్మిక శోభను దేశ నలుమూలల చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు అంకెం సురేష్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానందరెడ్డి కబడ్దార్.. నోరు అదుపులో పెట్టుకో

- తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ




**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24:** తనకు హత్యకు కుట్ర పన్నారంటూ వైసీపీ నేత మహానందరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తెలుగుయువత నాయకులు తీవ్రంగా స్పందించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహాతో పాటు ఇతర నాయకులు మీడియాతో మాట్లాడుతూ మహానందరెడ్డి ఒక రౌడీ షీటర్ కాబట్టే ఆయన్ని పోలీసులు చట్ట ప్రకారం స్టేషన్ కు పిలిపించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే పోలీస్ స్టేషన్ కు ఎన్నిసార్లు వచ్చావో గుర్తు లేదా అంటూ నిలదీశారు. పోలీసులు నిన్ను స్టేషన్ కు పిలిపిస్తే.. దాని వెనుక దగ్గుపాటి ఉన్నారని.. హత్యకు కుట్ర చేస్తున్నారని చెప్పడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అనుకుని ఉంటే గత 15నెలలుగా నువ్వు నగరంలో స్వేచ్ఛగా తిరిగేవాడివా అని ప్రశ్నించారు. నీతో పాటు మీ అన్న ప్రసాద్ రెడ్డితో ఉన్న వ్యక్తిగత కక్షల వలన హత్య చేస్తే అందులో దగ్గుపాటి ఉన్నారని ఆరోపణలు చేశారన్నారు. అసలు ఈ కేసులో దగ్గుపాటి పాత్ర లేదని స్వయంగా న్యాయస్థానమే నిర్ధారించిందన్నారు. మరోవైపు హాఫ్ నాలెడ్జ్ తో మాట్లాడుతూ సూపర్ సిక్స్ బహిరంగసభ ద్వారా నష్టపోయామని మాట్లాడుతున్నావన్నారు. ఈ సభ నిర్వహించే ముందు పార్కింగ్ ఇతర అవసరాల కోసం స్థలం తీసుకుంటున్నప్పుడు.. అక్కడ పొలం, ఇతరత్రా ఏమైనా ఉంటే వాటికి అధికారుల ద్వారా ఎంత అవుతుందనేది అంచనా వేయించామన్నారు. ఆ లెక్క ప్రకారం రైతులకు ఎమ్మెల్యే దగ్గుపాటి 12లక్షల వరకు తన సొంత నిధులతో పరిహారం ముందే చెల్లించారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు నష్టం జరిగే పనులు ఎప్పుడూ చేయదన్నారు. ఈ రోజు నిన్ను పోలీసులు పిలిచారనే అక్కసుతో ఎమ్మెల్యే దగ్గుపాటి పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున, శివ, ఎస్టీ సెల్ నాయకులు జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలోఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్ ప్రారంభించిన టీటీడీ చైర్మన్





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 24:** టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు బుధవారం తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శనతో పాటు రామ్ భగీచా-2 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూ లైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్‌ను ఆయన అభినందించగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్‌ను కూడా సందర్శించారు.గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి శ్రీమతి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమాన వెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా తిరుమలలో మీడియా అందిస్తున్న సేవలను అభినందించిన చైర్మన్ శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతికూల అంశాలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తామని, వాటిని సంచలనాత్మకంగా చూపించడం మానుకోవాలని మీడియాకు సూచించారు. స్వామి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీమతి జనకీదేవి, శాంతారామ్, నరేష్ కుమార్, జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాలకు చెందిన వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు

- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్
- ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి
- నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో చేనేతలకు శిక్షణ
- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన : మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధి అమరావతి,సెప్టెంబర్ 24:** శ్రీ సత్యసాయి జిల్లాహిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

**పట్టు సాగు పెంచేలా చర్యలు**

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణ చేస్తున్నారా..?

-ప్రజలను అడిగిన జెడ్పీ సీఈఓ జి.శివశంకర్




**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 24:** గ్రామ పారిశుధ్య కార్మికులు రోజువారి ఇంటింటా చెత్త సేకరణ చేస్తున్నారా లేదా అని జెడ్పీ సీఈఓ జి.శివశంకర్ ప్రజలను ఆరా తీశారు. బుధవారం మండలంలోని బుక్కచెర్ల పంచాయతీలో ఎంపీడీఓ బి.విజయలక్ష్మితో కలిసి క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గురించి విచారించారు. అదేవిధంగా గ్రామంలో ఇళ్లకు నీటి సరఫరా అయ్యే విధానాన్ని వీధుల్లో ఇళ్ల వద్ద ఉన్న ప్రజలతో వివరాలను తెలుసుకున్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సేకరించిన తడి, పొడి చెత్తను విక్రయించడం ద్వారా ఇప్పటి వరకు పంచాయతీకి ఎంత ఆదాయం సమకూరిందని ప్రశ్నించారు. సంపద తయారీ కేంద్రంలో తొట్టెల్లో వేసిన చెత్తలో వానపాములను వదిలి మరగబెట్టాలన్నారు. ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమకుమార్, పంచాయతీ కార్యదర్శి వి. మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు..

## 38మందికి రూ.12.80లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- పేదవాడి ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉంటుంది



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24:** రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో, ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 38మంది లబ్ధిదారులకు సుమారు 12 లక్షల 80వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారికి.. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్ద ఎత్తున సాయం చేస్తున్నట్టు వారు తెలిపారు...

## విజయవాడ ఉత్సవ్‌కు నందమూరి బాలకృష్ణకు ఆహ్వానం

- కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ఎంపీ కేశినేని శివనాథ్..



**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 24:** నగరంలోని మురళి ఫార్చ్యూన్‌లో ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి "విజయవాడ ఉత్సవ్" కమిటీ సభ్యులు ముత్తవరపు మురళీ కృష్ణ,అనిల్ సుంకర బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ ఉత్సవ్ వైభవం, సాంస్కృతిక ప్రాధాన్యం, నగర ప్రజల ఆత్మీయత గురించి వివరించారు. రాష్ట్ర ప్రజలకు వినోదం, ఆధ్యాత్మికం, సాంస్కృతిక రంగాల్లో కొత్త వెలుగులు నింపుతున్నవిజయవాడ ఉత్సవ్ విశిష్టతను బాలకృష్ణకు తెలియజేశారు. విజయవాడ ఉత్సవ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా బాలకృష్ణను కోరుతూ ఆహ్వాన పత్రికను ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి ఉత్సవ్ కమిటీ సభ్యులు అందజేశారు. విజయవాడ ప్రజలతో కలసి ఈ వేడుకల్లో భాగమవ్వడం ఆనందంగా ఉంటుందని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సానుకూలంగా స్పందించారు. ఉత్సవ్ వేడుకల్లో తాను తప్పకుండా పాల్గొంటానని బాలకృష్ణ తెలిపారు.

## మేయర్ వసీం..ఎమ్మెల్యే దగ్గుపాటికి బహిరంగ క్షమాపణ చెప్పు

- లేదంటే నీ ఛాంబర్ ని ముట్టడిస్తాం..
- నీ అంకుల్, నువ్వు నగారానికి ఏం చేశారో అందరికీ తెలుసు




**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 24:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై తీవ్ర విమర్శలు చేసిన మేయర్ వసీం బహిరంగ క్షమాపణ చెప్పాలని.. తెలుగుదేశం పార్టీ అర్బన్ టీడీపీ మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైఫుద్దీన్, కార్పొరేటర్ జనబలం బాబా మాట్లాడుతూ మేయర్ చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సైఫుద్దీన్ మాట్లాడుతూ మేయర్ తో పాటు కార్పొరేటర్లు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. అసలు వసీం ఎప్పుడు రాజకీయాల్లో వచ్చాడు.. ఆయనకు చరిత్ర గురించి ఏం తెలుసునన్నారు. తన అంకుల్ వెంకట్రామిరెడ్డి సహకారంతో దొడ్డిదారిన మేయర్ అయ్యారన్నారు. 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే అనంత వెంకట్రామిరెడ్డిని 40రోజుల్లోనే కుప్పకూలేలా ఎమ్మెల్యే దగ్గుపాటి 23వేల ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. కేంద్ర నిధులతో వచ్చిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయకూడదని ఎక్కడ రాసిందని నిలదీశారు. అది మీ ఇంట్లో సొమ్ము కాదన్నారు. పైగా కమిషనర్ కూటమికి అనుకూలంగా పని చేస్తున్నరాంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ ని బెదిరించడానికి ఆయన మీ ఇంట్లో పని మనిషి కాదంటూ చురకలంటించారు. వెయ్యి కోట్ల అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని.. కేంద్రం నుంచి నిధులు తెచ్చామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. వాస్తవంగా ఆ నిధులు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చినవి అన్నారు. గత వెంకట్రామిరెడ్డి గురించి చిన్నపిల్లాడిని అడిగినా ఆయన 9నెంబర్ల లీడర్ అని చెబుతారన్నారు. మైనార్టీలకు ద్రోహం చేసింది వెంకట్రామిరెడ్డేనంటూ విమర్శలు చేశారు. మేయర్ తన వ్యాఖ్యలను ఉపసహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఛాంబర్ని ముట్టిస్తామన్నారు. మేయర్ వసీం పిచ్చెక్కి మాట్లాడుతున్నాడని.. ఆయన ఏం అభివృద్ధి చేశాడో వైసీపీ కార్పొరేటర్లే చెబుతారన్నారు. ఎన్నో సార్లు కౌన్సిల్ సమావేశాల్లో కార్పొరేటర్లు మీకు వ్యతిరేకంగా కింద కూర్చొని నిరసన తెలపలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధితో పాటు పాలనపై అవగాహన లేకుండా మేయర్ గా కొనసాగుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక.. కుల్లు, కుతంత్రాలతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతి నిత్యం ఆయనపై ఏదో విధంగా బురదచల్లాలని చూస్తున్నారని ఆరోపించారు. మా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజల సంక్షేమం, అభివృద్ధి వైపు మాత్రమే చూస్తున్నారని స్పష్టం చేశారు.